తల్లి కావాలని
కలలు గన్న
ఆ యిల్లాలు
గర్భవతినని తెలిసి
ఎందుకు
ఆనందించలేదు?

# చుక్కల్లో పెద్దచుక్క

హిమబిందు
కథ

''చుక్క... చుక్క''

''ఆ... వచ్చె... వచ్చె'' బంతిపూల మాల కొప్పుమీద పెట్టుకుంది ప్రియంగా... పొద్దున్నే గుడిసె చుట్టూ వున్న బంతిచెట్ల నుండి పూలుకోసి ఊకబంతిపూలు కలిపి కూనిరాగాలు తీస్తూ మాలకట్టి ఇచ్చాడు సారయ్య.

''చుక్క''

''ఆ... ఆ...''

పోయినసారి .టౌన్లోకెళ్లినప్పుడు బజార్లో కొన్న జాలీ ఫేసుపౌడరును ముఖానికి, మెడకు, చేతులకు పూసుకుని రాత్రి అతని సరసంలో పగిలిపోయిన గాజులు. కొద్దిగానే వున్న చేతులను చూసుకుంటూ మరిన్ని గాజులు వేసుకుంది తనలో తానే సిగ్గుపడు తూ, నుదుట పావలా బిళ్లంత బొట్టు పెట్టుకుని బయటకు వచ్చింది.

''అమ్మ బయటకు వచ్చిందే లచ్చి...'' లచ్చి కిసుక్కున నవ్వేసరికి తలదించుకుని సిగ్గుపడింది చుక్క.

''ఏందీ... సారయ్యగాని వున్నాడా గుడిసెలో''

''పొండి'' గారంగా అంటూ ''పదండి పోదాం'' అని చెప్పులు తొడుక్కుని గుడిసె తడికలాగి తీగెచుట్టి వారిని అనుసరించింది.

నాగరికతకు మరీ దూరంగా కాకుండా దట్టమైన అడవికి దగ్గరలో వుంది ఆ కోయగూడెం... రోజూ ఆడ మగ టౌన్‌లో ఏదో ఒక పని చేయడంకోసం వెళ్తుంటారు. పసిపిల్లల తల్లులు, ఆరోగ్యాలు అంత బాగా లేనివాళ్లు, భర్తకు మురిపమైనవాళ్లు అడవిలో



కి వెళ్లి కట్టెపుల్లలు తెచ్చుకుంటారు వంట కోసమని. అలా ఎంతోకాలం ఇంట్లో వుండ లేక వాళ్లు సంపాదిస్తున్నారు మనం సంపాదిం 'అన్న పట్టుదలతో కట్టెలు మరిన్ని తయా రుచేసుకుని పెద్ద పిల్లలకు చిన్న పిల్లల్ని, కోళ్లను, మేకల్ని అప్పజెప్పి కట్టెలు అమ్ముకో వడం కోసం టౌనుకు వెళ్తున్నారు. నలుగురై దుగురు కల్సి ఓ గుంపుగా బైలుదేరి

అడవిలోకి వెళ్లి కట్టెలు మోపులుగా కట్టుకుని బయలుదేరుతారు.

''దేవతకు మొక్కుకుని వచ్చావా?''

''ఎందుకు మొక్కుకోవడం వాడుంటే వాడికందకుండా ఉరుక్కుంటూ రావటంలేకుంటే మనకు పండగే... దేవతేం చేస్తుంది? దేవుడేం చేస్తాడు. మనం బతికే బతుకు చూస్తున్నారా? మీరుగూడా పిచ్చిగా మొక్కుకోకండి''

''పోవే నీ మాటలు... చుక్కీ... ఇలా అంటున్నానని అనుకొని బాధపడకు గానీ నువ్వంటే కోయగూడావికి అంతటికీ ప్రాణం... సారయ్య అంటే అంతే... ఉన్న దాంట్లోనే ఇంత పెట్టే రకాలు. ఇంత మంచోళ్లయిన మీకు ఏంటే ఈ రాత'' కడుపున ఒక కాయకాయకపోయే. నువ్వేమో ఇట్లా అంటావు... సారయ్య తెగ మొక్కులు మొక్కుతున్నాడు''

నవ్వింది చుక్కి.

''నేనంటే మొక్కటంలేదు. నా కోరిక తీర్చడంలేదు మరి...''

''సారయ్య కోరిక తీర్చవచ్చుగా మొక్కుతున్నాడుగాబట్టే అవి అంటావా'' లక్ష్మి అలా అనేసరికి అంతా నవ్వారు.

లక్ష్మి కొంచెం చదువుకుంది. పెళ్లి పేరుతో ఇక్కడికి వచ్చిపడింది. చుక్కి పేదింటి పిల్లగావడంతో చిన్నప్పుడు ఒక ఆఫీసర్ ఇంట్లో పనికి కుదిరించారు తల్లి తండ్రి. అక్కడ వుండడంతో క్రమశిక్షణ, చక్కగా మాట్లాడడం, ఇంటిపని, వంటపని అన్నీ వచ్చేశాయి చిన్నతనంలోనే... పెద్దయ్యే సమయం వచ్చేసరికి వాళ్లు వుంచుకోమని తల్లితండ్రిదగ్గరికి పంపారు.

సారయ్య జాతరలో చుక్కిని చూసి ప్రేమించాడు. ఇంటికి తెగ తిరిగి బతిమాలి వాళ్లనుఒప్పించి చుక్కిని ఇంటికి తెచ్చుకున్నాడు. చుక్కి అంటే పంచప్రాణాలు సారయ్యకు. ఏ పని చేయనీయడు అన్నీ తనేచేసి పనికి పోయేముందు.

''ప్చ్...'' అడవికి వెళ్లి తెగ కష్టపడుతున్నావ్'' పేరుకేగాకుండా చూడచక్కనిదానివి. నేను ఎంత జాగ్రత్తగా తాకుతాను నిన్ను... ముట్టుకుంటే మాసిపోయేట్టుగా వుండే నీవు నల్లబడిపోతున్నావ్'' అంటూ తెగ ముద్దుచేసి విడవలేక వదలలేక వెళ్లిపోతుంటాడు రోజూ.

చుక్కి అతని ప్రేమకు ఆశ్చర్యపోతూ కన్నీళ్లు పెట్టుకుంటుంది ఒక్కోసారి మితిమీరిన ఆనందంతో.

అడవి దగ్గరికి వచ్చారు.

ఆ అడవి అంటే ఎంతో ఇష్టం చుక్కికి. తన సంగతి ఎట్లా వున్నా రెక్కాడితేగాని డొక్కాడని స్థితి గూడెంలో అందరిదీ. పిల్లలు, ఇబ్బందులు, ఖర్చులు వీటితో సతమతం అయ్యే ఇంటిలోని ఇద్దరూ పనిచేసి సంపాదిస్తేనే కాస్త నవ్వులు ముఖాన...వాళ్లకు కట్టెలు దొరుకుతాయి అన్న ఆశ... తనకు పక్షులు అరిచే అరుపులు, చల్లటి గాలి, పచ్చటి చెట్లు ఇవి ఇష్టం. సారయ్య దగ్గర ఎంత హాయిగా వుంటుందో ఈ అడవిలో అంత హాయిగా వుంటుంది.

అడవిలో కొంచెం దూరం నడిచారు. రకరకాల చెట్లకు దట్టంగా అల్లుకుపోయిన తీగెలను చూసేసరికి సారయ్య గుర్తుకొచ్చాడు.

ఒకసారి తామిద్దరూ ఈ అడవిలోకి

వచ్చి చాలా సేపున్నారు. అప్పుడన్నాడు అతను చెట్టును తీగెను చూపిస్తూ.

"అదిగో నువ్వూ నేను... నేను పనికి పోయానని నన్ను మర్చిపోకు... అడవిలోకి వచ్చినా ఇదిగో ఇక్కడ నేనే వుండాలి" అంటూ ముక్కు గుండెను వేలితో పొడిచాడు — నవ్వింది కువకువ. విచిత్రంగా చూశారు చుట్టున్నవాళ్లు. తర్వాత ఆటలు పట్టించారు.

నడక సాగించారు చాలా పొద్దుపోయింది. ఆ అడవిలో చెట్లమధ్య సన్నటి కాలిబాటలు రోజూ తిరిగేవారికే అంతుపట్టనట్టు వుంటాయి. కొత్తవారికైతే దారితప్పటం ఖాయం. అడవిలోపల విలువైన టేకు రోజ్‌వుడ్ చెట్లు పుష్కలంగా వున్నాయి. వాటిని కాపాడడానికి అటవీశాఖ అధికారులు, కాపలాదారులూ వున్నారు. వీళ్లందరి కన్నుగప్పి కలపను అక్రమంగా తరలించుకు పోయే స్మగ్లర్లు వున్నారు. వాళ్లు తీసుకెళ్లగా మిగిలిన చెట్ల కొమ్మలు పనికిరాని దుంగలను పుల్లలుగా చీల్చి మోపులుగా కట్టి టౌనులో అమ్మి ఏరోజు జీవనం ఆరోజు గడుపుకునే కుటుంబాలు ఆ కోయగూడెంలో.

అడవిలో ఫారెస్ట్ గార్డులు కనపడితే చాలు అప్పటికప్పుడు చలిజ్వరం వచ్చినట్లే... పరిగెత్తే వీలుకూడా వుండదు. తిట్టి, కొట్టి నానా విధాలుగా వేధించి హింసిస్తారు. అందుకే అడవికి బయల్దేరేముందు ఆరోజు గార్డు డ్యూటీలో వుండకూడదని మొక్కుకుంటూ వుంటారు.

ఆరోజు వారి మొక్కు ఫలించింది. కట్టెల మోపులతో టౌనుకు వెళ్లారు కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ"

ముక్కు నవ్వుకుంది వారి ఖాదస్త్రానికి.

◇ ◆ ◇

అలసిపోయి అటు తిరిగి పడుకున్న ముక్కుని తట్టిలేపి దగ్గరకు తీసుకున్నాడు సారయ్య.

"ఏంటి అట్లా వున్నావ్"

"ప్చ్... ఏం లేదు"

## పార్కు — పుస్తకాలు



సియోల్‌లో యుద్ధంలో మరణించిన ఒక లక్షా 40 వేలమంది యోధులకి గోరీ కట్టించారు. ఇప్పుడా గోరీలున్న ప్రాంతం జనాలకి మనోరంజకమైన పబ్లిక్ పార్కు అయిందిట. హాయిగా గడపడానికి వస్తారుట అక్కడివాళ్లు. తూర్పు జర్మనీలోని లీప్‌జిగ్ ప్రభుత్వ లైబ్రరీ పశ్చిమ జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ లైబ్రరీలు కల్సి పనిచేస్తున్నాయిప్పుడు. అక్కడ 20 మిలియన్ పుస్తకాలున్నాయిట. బాపురే!

— అచ్యుతుని రాజ్యశ్రీ

"నల్లటి ఈ చీరె శానా బాగుంది నీకు... అరె... ఏంటిది ముల్లు గీసుకుందా" అంటూ పిక్కదగ్గర వేలితో రాసి మూశాడు.

"శానా చిక్కిపోతున్నావ్" అంటూ ముద్దులు పెట్టుకున్నాడు మనసులో దుఃఖాన్ని అదిమిపెట్టుకుని కృంగిపోతున్న ముక్కి అతన్ని చుట్టేసి బావురుమంది" ముక్కని లేపి కూర్చోబెట్టాడు భయంగా.

"ముక్కీ... ముక్కీ" వళ్లంతా తడిమి తడిమి అక్కున చేర్చుకున్నాడు.

"ఏంటే... ఏంటే... నువ్వేడవడం ఏంటే" అంటూ...

"మనకు పిల్లలు పుట్టరేమో... అంతా అనుకుంటున్నట్లు నేను అమ్మనుకానేమో? లచ్చయ్యలాగా, పోషంలాగా పిల్లలకోసం మళ్లీ పెళ్లిచేసుకుంటావా?నేనేంగావాలి అప్పుడు"

సారయ్య గలగలా నవ్వాడు.

"మళ్లీ పెళ్లిచేసుకోటానికా మీ ఇంటిచుట్టూ తిరిగి నిన్ను పెళ్లిచేసుకుంది? నేను తెలివికలవాడ్ని. వాలా తెలివికల పెళ్లాం నాకు కావాలనుకున్నాను. ఈ గూడెంలోనే వరుసైనవాళ్లెంతోమంది వున్నారు. చేసుకోకపోయి నానా? కానీ... నువ్వు మరోలా అనుకోకే ముక్కీ... నాకో కొడుకో, కూతురో పుట్టాలనుందే... చిన్న చిన్న మెత్తటి బుగ్గల్ని ముద్దెట్టుకోవాలని వాడికి నేను నీళ్లుపోయాలని... బళ్లోకి పంపాలని... నాకంటే తెలివికలోడ్ని చేసి... బాధపడకే ముక్కీ... అలా అన్పిస్తుంటది. మనకి పిల్లలు పుట్టాలని శానా ఇదిగా వుందే"

"పోనీలే ఏం చేస్తాం... పడుకో... మందులు వాడమన్నారువాడాం... అయినా పుట్టలేదు ముక్కీ... నాదో మాట"

"ఏంటది?"

"మొక్కుకోవే... పుడతారేమో?"

బావురుమంది ముక్కి అతని వడిలో వాలిపోయి.

◇ ◆ ◇

ముక్కి కడుపుతో వుంది. సారయ్య ఆనందం ఇంతా అంతాకాదు. ఇక గూడెం ఆనందం మాటల్లో చెప్పలేకుండా వుంది. ఎవరో ఒకరు ఏదో ఒకటి పట్టుకొచ్చి ముక్కిచేత బలవంతంగా తిన్పిస్తుంటే పనులు మానేసి ముక్కి దగ్గరే కూర్చుండిపోతున్నాడు సారయ్య పుట్టబోయే బిడ్డకోసం ఆత్రంగా ఎదురుచూస్తూ... ప్రతిక్షణం ముక్కని అపురూపంగా చూసుకోసాగాడు.

ఆ రాత్రి వేడివేడి అన్నంలో మాంసం కూరకలిపి ముక్కని వెన్నెల వెలుగులో కూర్చోబెట్టి తినిపిస్తున్నాడు.

"ముక్కీ... ఏంటే అదోలా వుంటున్నావు... నువ్వు అస్సలు సంతోషంగా వుండడంలేదు. ఏంటో ఆలోచిస్తుంటావు... గలగల నవ్వేదానివి. ఆ నవ్వే కరువైపోయింది. కడుపుమీద చేయివేస్తే విసిరి కొడ్తున్నావు. మనకు పిల్లలు పుట్టరేమో నేను ఇంకో పెళ్లి చేసుకుంటానేమో అని బెంబేలు పడేదానివి. ఇప్పుడు అమ్మనవుతున్నాను నీ ఆటకట్టు అని ఏ రోజన్నా నువ్వు అంటావేమో అని చూస్తున్నాను. ముక్కి నీ మనసులో బాధ నాతో చెప్పవా? నీకు నేను నాకు నీవు మనమధ్య రహస్యాలు ఎందుకే... మీ అమ్మ దగ్గరికి పోతావా?"

"ఊహు. నీ దగ్గరే వుంటా!"

"ఏదో అన్నానుగానీ నిన్ను వదిలి

ఒక్కరాత్రికూడా నేను వుండలేను"

సిగ్గుగా నవ్వింది మక్కి.

"అబ్బ... ఎన్నిరోజులైందే నీ ముఖాన నవ్వుచూసి. గూడెపోళ్లు ఏమంటున్నారో తెల్సా... ప్రసవం గురించి భయపడుతుంది అందుకే అట్టాగుంటుంది అంటున్నారు" అంటూ మూతితుడిచి నీళ్లు తాగించి జాగ్రత్తగా పడుకోబెట్టాడు.

"అచ్చయ్య ఏదో మాట్లాడాలన్నాడు పోయివస్తా పడుకో" తల వూపింది మక్కి.

"వచ్చి తింటాలే అన్నం" అంటూ నుదుటిమీద ముద్దు పెట్టుకుని వెళ్లిపోయాడు. మక్కి మనసు బాధగా మూలిగింది. అతని ప్రేమకు తట్టుకోలేక మౌనంగా ఏడ్చింది. అప్రయత్నంగా చేయి కడుపుమీదికి పోయింది.

'ఛీ'అంటూ చేయి ప్రక్కకుతీసుకుంది.

◇ ◆ ◇


ఆరోజు మక్కి మనసు ఆనందంగా వుంది. రాత్రి సారయ్య సరసం తాలూకు గుర్తులు అద్దంలో కనిపిస్తుంటే వాటిని చూసుకుంటూ తయారవసాగింది.

రేపే తమ 'పెళ్లిరోజు' అనుకుంటుంటే తెల్లటి బుగ్గలు ఎరుపెక్కసాగాయి. పెళ్లిరోజున పొద్దుటినుండి సాయంత్రందాకా ఎట్లా వుండాలో రాత్రే చెప్పాడు. రాత్రి ఎట్లా వుండాలో గుడిసెలో ఏకాంతంగా వున్నా చెవిలో గుసగుసగా చెప్పాడు.

ఇప్పుడు అడవికి వెళ్లి రెండు కట్టెల మోపులు కట్టుకుని టౌన్‌లో అమ్ముకుని సారయ్యకు ఏదన్నా కొని పెళ్లిరోజున ఇవ్వాలని మక్కి ఆలోచన.

ఆరోజు లాలమ్మ, మక్కి ఇద్దరే బయల్దేరారు. మిగతావాళ్లు వెనగ్గా వస్తామని మీరు వెళ్లండన్నారు. అడవికి వెళ్లినంత సేపు లాలమ్మ తన భర్త తనను ఎలా చూసుకుంది చెబుతుంటే మక్కి శ్రద్ధగా వినసాగింది.

అడవిలోకి అడుగుపెట్టి మొదటిసారిగా దేవతకు మొక్కుకుంది మక్కి... ఈరోజు



ఎవ్వరికంటా పడకుండా రెండు కట్టెలమోపులు కట్టుకోగలిగితే చాలు.

"నువ్వటుపో... నేనిటుపోతా" ఇద్దరూ చీలిపోయారు. చుక్క త్వరగానే ఒక మోపు కట్టుకుంది. రెండో మోపుకు కూడా కట్టెలు, పుల్లలు బాగానే దొరికాయి.

"ఏయ్" ఉలిక్కిపడింది చుక్క. వంగి వున్న చుక్క కళ్లెత్తి చూసింది. ఎదురుగా గార్డు. జారిన పైటకు ఒక దండాన్ని పారేసి కన్పిస్తున్న యవ్వనసంపదకేసి ఆత్రంగా, ఆశగా చూస్తున్న అతన్ని అలాచూసేసరికి వంటినిండా చమటలు పట్టాయి చుక్కకి. లేచి నిలబడింది.

వొళ్లంతా శూలాల్లాంటి చూపులతో గుచ్చిగుచ్చి చూశాడు.

"పిటపిటలాడుతూ ఎంతందంగా వున్నావే"అంటూ అడుగుముందుకు వేశాడు. రెండడుగులు వెనక్కు వేసింది చుక్క.

వంకాయ రంగులో వున్న చీరమాటున శరీరం తెల్లగా కన్పిస్తుంటే తట్టుకోలేక మరోఅడుగు ముందుకేశాడు. చీరె గోచీపెట్టి కట్టడంతో తెల్లటి పిక్కలు, తెల్లటి పాదాలకు పెట్టుకున్న కడియాలు అతన్ని ఊరిస్తున్నట్లు, ఆహ్వానిస్తున్నట్లనిపిస్తుంటే మరో అడుగు ముందుకేసి చుక్కని పడిసి పట్టుకున్నాడు.

"బాబుగారూ... వదిలేయండి" చేతులు జోడించింది.

"మోపులెత్తుకెళ్లవే పిచ్చిమొహమా... ఇప్పుడేగాదు. ఎప్పుడూ విన్నే మనసు మరి నువ్వు నాకు" అంటూ కన్నుకొట్టి దగ్గరకు లాక్కున్నాడు.

"బాబుగారూ నేనలాంటిదాన్నిగాదు" గరుకుగా నవ్వాడు గార్డు.

"ఎవరుమాత్రమలాంటివాళ్లంటారు. ఏదో పరిస్థితినిబట్టి సర్దుకుపోతుండాలి... నీకు కొత్తగాని శానామంది పుల్లలు ఏరుకునే వాళ్లు ఇలా మాతో సహకరిస్తుంటారు. మేము వాళ్లకు సహకరిస్తుంటాము. నేను కొత్తగా ఈ మధ్యనే వచ్చాను. ఎవరో ఒకరు కన్పిస్తున్నారుగానీ నీలాంటి చక్కని చుక్క మాత్రం కన్పించలేదు. అబ్బ ఏంఅందం. ఏ సినిమాపిక్చరు నీముందుదిగదుడుపే"అంటూ మరోసారి మరింత దగ్గరకు లాక్కున్నాడు.

"బాబుగారూ.. మీరు అన్నలాగా వుండాలి... అయ్యలాగా వుండాలి... దేవుడిలాగా వుండాలి... మేం పేదవాళ్లమని గతిలేనివాళ్లమని ఇలా మమ్మల్ని దోచుకుంటే"

"ఏయ్ ఆపవే... పెద్ద చెబుతున్నావ్ నీతిమాటలు. మీలాంటివాళ్లు మేం దగ్గరకు లాక్కుంటే పొంగిపోతారు. నువ్వేంటి" అంటూ కౌగిట్లో మోటుగా నలిపేశాడు.

"ఎవరో ఏదో వున్నారని... అందరూ అలా వుంటారని...." చుక్క మాటలు గాల్లో కలిసిపోయాయి. అతని కామానికి బందీ అయింది.

ఆ తర్వాత అందరితో కల్సి ఇంటికి వచ్చింది. జీవితంలో మొదటిసారి మొక్కిన మొక్కు తనకు అశుభాన్ని కలిగించిందని వాపోయింది. దుఃఖించింది.

ఎవరికీ అనుమానం రాకుండా రెండు కట్టెల మోపులు ఇంటికి తెచ్చింది లాలమ్మతో పాటు. వంట్లో ఓపిగ్గా లేదని టౌనుకు రాలేనని చెప్పింది వారితో. అలా వచ్చి మంచంమీద పడిపోయింది. పెద్దపెట్టున జ్వరం వచ్చింది. పదిరోజులు మూసిన

కన్నులు తెరవలేదు.

తర్వాత కడుపు అని తెలిసేసరికి కృంగిపోయింది. ఎవ్వరికీ తెలియకుండా ఏవేవో నూరుకుని తాగింది. కడుపు పోలేదు. ప్రతిరోజూ మనసులో ఏడుపే... ఎలా దీన్ని పోగొట్టుకోవడం అని... ఎన్నో ప్రయత్నాలు చేసింది. ఫలితం లేదు.

అన్నం తిని ప్రక్కలో చోటుచేసుకుని పడుకుని దగ్గరకు తీసుకుంటున్న ఆ చేయిని చూసి నిద్ర నటించింది.

"చుక్కీ... నిద్రపోయావే... పడుకో హాయిగా... బుజ్జిగాడూ నిద్రపోయి వుంటాడు" అంటూ చుక్కి వీపును పదేపదే ముద్దాడుతూ, వళ్లంతా తడుముతూ ఎప్పటికో నిద్రపోయాడు. చుక్కి ఎంతో అసహనంగా ఫీలయింది. అతను గాఢంగా నిద్రపోయింది గమనించిన తర్వాత అతని చేతిని తీసి ప్రక్కనే వుంచి మెల్లగా లేచి నిలబడింది. మెత్తగా అడుగులు వేస్తూ వేలబావి దగ్గరకు చేరింది.

పాదం ముందుకు జరుపుతుంటే ప్రాణభయం పట్టుకుంది. కడుపుకేసి చూసుకుంటూ మరో అడుగువేసి కెవ్వున కేకేసింది. సారయ్య దిగ్గున లేచాడు.

◇ ◆ ◇

వారంరోజులు గడిచాయి. గూడెమంతా మూగబోయినట్లుగా అయింది. సారయ్య పూర్తిగా కృంగిపోయాడు. చుక్కిమాత్రం ఎంతో ఆనందంగా చెప్పలేనంత ఆనందంగా ఇప్పుడు కడుపులో ఆ పాపఫలితంలేదు. హాయిగావుంది చుక్కిమనసు. తేలిగ్గా గాలిలో తేలిపోతున్నట్లుగావుంది చుక్కి శరీరం.

ఆరోజు అర్ధరాత్రి సారయ్య మరికొంత మంది కల్సి చుక్కిని బావినుండి బయటకు తీసి టౌనుకు తీసుకెళ్లారు ఏడుస్తూ... రక్తసావం ఎక్కువ కావడంతో చుక్కి తె. సంతోషించింది ఈ ప్రయత్నం ఫలించిందని. మిగతావాళ్లు తెగ బాధపడిపోయారు. సారయ్య గోదుగోదునఏడ్చాడు పసిపిల్లాడిలా.

వారం రోజులు హాస్పిటల్లో వుంచమన్నారు. కడుపులో అంతా శుభ్రం చేసిన తర్వాత "త్వరగా వచ్చారు. లేకుంటే పెద్ద ప్రాణానికే ముప్పు అయ్యేది" అని చెప్పారు.

"చుక్కి"

"ఊ"

"బాధపడకే పోతేపోయింది వెధవకడుపు. నువ్వు నాకుదక్కావు. అదే చాలు నాకు. మరో బిడ్డ పుట్టకపోతారా ఏంటి? రేపే బావికి గూనలు వేయిస్తాను. ప్చ్... మొద్దునిద్ర పోయాను... నువ్వు లేచినప్పుడల్లా నన్ను లేపమని చెప్పాను.. ఆదమరచినిద్రపోతున్నాడు నిద్రచెడగొట్టడమెందుకనుకున్నావుగదూ నువ్వు... ఏమోలే... నువ్వు చల్లగా వుండాలేగానీ పిల్లలకేం కొదవ... వాళ్లు పుట్టేందాకా మనమే ఒకరికొకరు పిల్లలం"

సారయ్యనుచుట్టేసి ముఖంమీద ముద్దులు కురిపించింది చుక్కి. అతను ఆశ్చర్యంనుండి కోలుకోకముందే "అడవికి కట్టెలకు పోను ఇకనుండి" గారంగా అంటున్న చుక్కిలో ఎన్నోఅందాలు కన్పించాయి సారయ్యకు.

"నీవెంటే వుంటాను ఎప్పుడూ" సారయ్య చేతులను తనచుట్టూ వేసుకుంటుంటే ఇదివరకులా స్వచ్ఛంగా, అయింది మనసు. సారయ్యమాత్రం ఆశ్చర్యంనుండి కోలుకోలేక కొత్తగా చూసుకోసాగాడు చుక్కిని.

◇ ◆ ◇